VICTORY

విక్టరీ

# కమ్యూనికేషన్ స్కిల్స్

VICTORY

విక్టరీ

# కెరీర్ ప్లానింగ్

VICTORY

విక్టరీ

# ఆశావహ దృక్పథంతో అద్భుత విజయాలు

డా॥ టి.యస్.రావు Ph.D

# కమ్యూనికేషన్ స్కిల్స్

## మాట్లాడటం ఓ కళ

**జీ**వితం ప్రారంభమయిన క్షణమే కమ్యూనికేషన్ కూడా ఆరంభమవుతుంది. కార్పోరేట్ ప్రపంచంలో –మేనేజ్‌మెంట్ ఎనాలసిస్‌లో కమ్యూనికేషన్ అనేది తప్పనిసరిగా ప్రధాన సాధనంగా వుంది. ప్రస్తుత మేనేజ్‌మెంట్ విధానంలో కమ్యూనికేషన్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. నిజానికి ఇపుడు వ్యాపార అభివృద్ధికి, వ్యాపార విజయానికి అనువైన కమ్యూనికేషన్ విధానమే కీలకంగా మారింది.

ఒక్క మాటలో స్థూలంగా చెప్పాలంటే మేనేజ్‌మెంట్ ఎనాలసిస్‌లో 'కమ్యూనికేషన్' ఆత్మ వంటిది అని చెప్పాలి.

సమాచారాన్ని తెలియచేయడానికి ప్రస్తుతం ఎన్నో సాధనాలున్నాయి. ప్రజల్లోకి త్వరగా చొచ్చుకు పోవడానికి ఏ రకమైతే బావుంటుందో తెలుసుకొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందడం తెలివైన వ్యాపార సంస్థల లక్షణం. వ్యాపారాల్ని, వాటి ఉత్పత్తుల్ని విస్తరింపచేయడానికి ఎన్నో రకాల కమ్యూనికేషన్ ఛానల్స్‌ను ఖర్చుకు వెనుకాడకుండా వినియోగిస్తున్నారు.

▲ టెలిఫోన్‌ని ఉపయోగిస్తున్నారు.

▲ రేడియోని ప్రచార సాధనంగా వాడుకొంటున్నారు.

▲ టెలివిజన్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అందులో ప్రసారాల కన్నా ప్రకటనల జోరే ఎక్కువగా వుంటుంది.

▲ న్యూస్ రీడర్స్‌ను ఉపయోగిస్తారు.

▲ ప్రింట్ చేసిన ఇన్విటేషన్లను ఉపయోగిస్తారు.

▲ పర్సనల్ లెటర్స్, పోస్ట్ కార్డులను వినియోగిస్తారు.

▲ మెయిల్ న్యూస్, మ్యాగజైన్ ఆర్టికల్స్ ద్వారా సమాచారాన్ని అందచేస్తారు. ప్రశ్నావళి, న్యూస్ పేపర్ల ద్వారా కూడా కమ్యూనికేషన్ ప్రాసెస్ జరుగుతుంది.

# కెరీర్ ప్లానింగ్

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏదో ఒక వృత్తిని ఎంచుకుని పనిచేయడం జరుగుతుంది. అదే వారి కెరీర్‌గా మారుతుంది. వ్యక్తి తన గురించి తాను తెలుసుకుంటూ, తనను తాను అభివృద్ధిపథంలో పయనింప చేసుకుంటూ, కెరీర్‌ల గురించి అధ్యయనం చేస్తూ, రకరకాల వృత్తి వ్యాపారాలను గమనిస్తూ వుండటం కెరీర్ ప్లానింగ్‌గా భావించవచ్చు. ఇది ఓ వ్యక్తి కెరీర్ గురించి సమాచారం సేకరించడం పైన ఆధారపడి వుంటుంది. ఇంకా చెప్పాలంటే ఓ వ్యక్తి ఓ వృత్తిలో లేదా పనిలో అతనికున్న నైపుణ్యం, ప్రతిభాపాటవాలను అనుసరించి తనకి ఏ జాబ్ అయితే సూటవుతుందో దానినే ఎంచుకోవడానికి ప్రయత్నిస్తాడు. అందువల్ల ప్రతి వ్యక్తి తన కెరీర్ గురించి చక్కగా ప్లాన్ చేసుకుంటాడు.

కెరీర్ ప్లానింగ్‌లో వ్యక్తిగత లక్ష్యాలు, అవకాశాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. కొన్ని వందల కెరీర్ ఆప్షన్లు వుంటాయి. మీకేం కావాలో మీకు తెలియక పోతే కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలో చాలా కష్టమే అవుతుంది. అందువలన మీ గురించి మీకో అవగాహన వుండాలి. మీరు ఏ రంగంలో స్థిరపడాలో స్పష్టంగా నిర్ధారించుకోవాలి. ఆ తర్వాత ఓ నిర్ణయానికి రావాలి. అయితే మీరో నిర్ణయానికి రావడానికి ముందు అందుకోసం కొంత సమయాన్ని వెచ్చించాలి. కొంత పరిశ్రమ చేయాలి. ఇందులో అలసత్వం పనికి రాదు.

## కెరీర్ ప్లానింగ్ వలన ప్రయోజనాలు :

కెరీర్ ప్లానింగ్ లోపిస్తే సమయం, పని, డబ్బు అన్నీ వృధా అవడమేకాకుండా చిరాకు పెరుగుతుంది. అదే మీకు కెరీర్‌ప్లానింగ్ వుంటే అది మీకు ఎంతో ప్రయోజనకారిగా వుంటుంది.

పాజిటివ్ థింకింగ్ వలన మృదు స్వభావం అలవడుతుంది. ఈ ప్రపంచం ఏ ఒక్కరికోసం సృష్టించబడలేదు. ఎన్నో రకాల జాతులు, తెగల సమాహారమే ఈ ప్రపంచం అనే విషయం అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది. మీరు కోరుకున్న కోరికలన్నీ వెంటనే తీరడం కూడా అంత సులభమైన విషయం కాదని కూడా అర్థం అవుతుంది.

పాజిటివ్ థింకింగ్ అలవరచుకోవడం వలన మీ చుట్ట వున్న ప్రపంచమంతా కొత్త పుంతలు తొక్కి ఎంతో ఆహ్లాదంగా కనబడుతూ విశదీకరించినట్లుగా అంతా విస్తరించినట్లుగా గోచరిస్తుంది. మీ గ్రాహ్య శక్తి మారుతున్న కొద్దీ మీ చుట్టూ వున్న ప్రపంచం కూడా మారుతున్నట్టనిపిస్తుంది.

పాజిటివ్ థింకింగ్  వలన మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం బావుంటాయి. దానివలన మీ చుట్టూ ప్రపంచం అంతా అందంగా వున్నట్లుగా గోచరిస్తుంది.

ఒకోసారి మనిషి తన తప్పు తెలుసుకుని మారే అవకాశం వస్తుంది ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. మీరు ఒక తప్పు చేసినప్పుడు ఆ తప్పు సరిదిద్దుకోవడానికి మీరు మారాలనుకుంటారు. అలా అనుకోవడమే పాజిటివ్ థింకింగ్. మీరు పాజిటివ్‌గా వుండండి. మీ ఆలోచనలని పాజిటివ్‌గా వుంచండి.

## మిమ్మల్ని మీరే మార్చుకోవాలి :

పాజిటివ్ థింకింగ్  వలన మానసిక పరిపక్వత కలుగుతుంది. మనం చేసే ఆలోచనలు, మాట్లాడే మాటలు, ఊహలు అన్నీ ఓ అర్థవంతమైన రూపాన్ని సంతరించుకుంటాయి. మనోవికాసం వలన సత్ఫలితాలు కలుగుతాయి. పాజిటివ్ థింకింగ్  అంతా మనసు మీదే కేంద్రీకృతమై వుంటుంది. అందుకే మనసుని మన కంట్రోల్‌లో పెట్టుకోవాలి. కానీ దాని కంట్రోల్‌లోకి మనం వెళ్ళకూడదు. పాజిటివ్ మైండ్ వుండటం వలన సంతోషం, ఆనందం కలగడమే కాదు, మన ఆరోగ్యం కూడా మన చేతిలోనే వుంటుంది. మన మైండ్ ఏం చేయాలనుకుంటుందో, ఏం కావాల కోరుకుంటుందో అదే జరుగుతుంది. ఏ విజయాలను సాధించాలనుకుంటున్నామో అవే విజయాలను చేజిక్కించుకోగలుగుతాం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Communication+Skills+Career+Planning+Aashavaha+Drukpadhamto+Adbhuta+Vijayalu**

* * *